

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 4 మే 2025 పేజీలు 8


## బీసీలను మోసం చేసింది కాంగ్రెస్సే

### - జనగణన విషయంలో కాంగ్రెస్ ది తప్పుడు ప్రచారం ఎంపీ డీకే అరుణ



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జనగణనతో పాటు కులగనన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రత్మాకమైందని ఎంపీడీకే అరుణ అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. డీకే అరుణ మాట్లాడుతూ గతంలో ఇదే విషయను న్నాం అని చెప్పాను అన్నారు.కాంగ్రెస్ చెప్తేనే మేము కుల గణన సైస్తున్నాం అని చెప్పడం పచ్చి అబద్ధం అన్నారు.కాంగ్రెస్ చేసిన కుల గణన ఓ తప్పుల తడక అన్నారు.సగం మంది ప్రజలు ఈ కుల గణనలో పాల్గొనలేదు అన్నారు.కానీ మేమే చేసాము అని గొప్పలు చెప్పడం కాంగ్రెస్ సిగ్గు చేటు పని అన్నారు.ఎన్నికల కోసమే కాంగ్రెస్ ఇలాంటి అంశాలను తెరపైకి తెస్తుంది అన్నారు.ఓట్ల సీట్ల కోసమే కుల గణన అంటోంది తప్పితే వాళ్ళకి చిత్తశుద్ధి లేదు అన్నారు.1931 లో కుల గణన జరిగిందని గుర్యుచేశారు.మత పరమైన రిజర్వేషన్లు కోరడం కాంగ్రెస్ కుట్రలో భాగమే అన్నారు.ముస్లిం ఓటు బ్యాంకు కోసమే కులగణన డ్రామా అన్నారు.ముస్లింలను బీసీలలో చేర్చడం అంటే బీసీలను మోసం చేయడమే అన్నారు.కానీ బీసీ అభ్యున్నతి కోసం పాటు పడుతున్నది బీజేపీ మాత్రమే అన్నారు.ఈ దేశ ఆకాంక్షలను నెరవేర్చందుకు మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది అన్నారు.కుల గణనకు మేమే

మిగతా 2లో

## గత బీఆర్ఎస్ పాలకులు ధరణి అనే మాయదారి చట్టాన్ని తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేసింది

### - రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గతంలో తాత ముత్తాతల నుంచి వచ్చిన భూములు, కష్టపడి కొనుకున్న భూములు, ప్రభుత్వం ద్వారా పేదలకు ఉచితంగా ఇచ్చిన పోరంబోకు భూములు, విలువైన ప్రభుత్వ భూములు మాయదారి ధరణి చట్టం వల్ల అన్యాక్రాంతం అయ్యాయని మంత్రి అన్నారు. భూభారతి చట్టం - 2025 పై పానగల్ మండలంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఒకప్పుడు ఉన్న భూ చట్టంలో పహాని ఉండేదని అందులో భూమికి సంబంధించిన సమగ్ర సమాచారం ఉండేదని, కానీ ధరణి వచ్చాక పాస్ పుస్తకంలో కేవలం భూ యజమాని పేరు తప్ప ఖాస్తు కు సంబంధించిన సమాచారం లేదని అందువల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. చివరకు అన్నదమ్ముల మధ్య భూ వివాదాలు ఏర్పడి హత్యలు చేసేదాక వెళ్లిందన్నారు. ఫిర్యాదులు చేద్దామంటే ధోరణిలో అవకాశాలు లేవన్నారు.అందువల్ల ధరణిలో వచ్చిన ఇబ్బందులు, ప్రజలకు అండగా ఉండాలని భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. విరాసత్ లో జరిగిన తప్పులను సరి చేసుకోవడం, జరిగిన తప్పులకు అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతిలో కల్పించడం జరిగిందన్నారు. రైతు తహసీల్దారుకు దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ 30 రోజుల్లో పరిష్కారం చేయకుంటే ఆటోమేటిక్ గా దరఖాస్తు ఆమోదం పొందుతుందని వివరించారు. ఒకవేళ తహసిల్దార్ తప్పు చేస్తే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చని వారు 60 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఆర్డీఓ తప్పు చేస్తే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని 60 రోజుల గడువు కలెక్టర్ కు ఉంటుందన్నారు. అదేవిధంగా తప్పు చేసిన అధికారి పై చర్యలు తీసుకునే అవకాశం భూ భారతి చట్టంలో కల్పించడం జరిగిందన్నారు. త్వరలోనే గ్రామ రెవెన్యూ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని, భూ రికార్డులు పక్కగా భద్రపరచడం జరుగుతుందన్నారు.

మిగతా 2లో




## బీసీలను మోసం చేసింది కాంగ్రెస్సే

(మొదటి పేజీ తరువాయి)

ఆదర్శం అంటూ కాంగ్రెస్ ఆదర్శం అని చెప్పడం సిగ్గు చేటు అన్నారు.60 ఏళు గా అధికారం లో ఉన్న మీరు ఇన్నాళ్లు ఎందుకు చేయలేదు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ విషయంలో కాంగ్రెస్ వాళ్ళు మాట్లాడితే ఆకాశం పై ఉమ్మితే వేసినట్లే అన్నారు.2029 ఎన్నికల వరకు జన గణనతో పాటు కుల గణన చేయాలనీ తీసుకున్న నిర్ణయం గొప్పదని అన్నారు.కేంద్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో చేసే సర్వే క్రెడబులిటీకి రాష్ట్ర ప్రభుత్వం చేయడానికి చాలా తేడా ఉందన్నారు.ఏ అంశాల ఆధారంగా కులగణ న చేస్తారో కేంద్రం ప్రభుత్వానికి తెలుసు అన్నారు. కాంగ్రెస్ చేసిన కులగణనపై బీసీ లే వ్యతిరేకించారంటే అర్థం చేసుకోవాలి అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు. రైతు బంధు రాలేదు,రణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదు. ఇక ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వడం లేదు ప్రజా ప్రతినిధుల కోటాలో తమ నుంచి రిప్రెసెంటేషన్స్ ఎందుకు అడగలేదు అన్నారు. ఎంపీ కోటాకు ఎన్ని ఇల్లు ఇస్తారని ప్రశ్నించారు.ఇందిరమ్మ ఇళ్ల పేరుతో డ్రామాలు ఆడితే ఊరుకోనుఅన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే అర్హులా పార్టీ ల పరంగా ఇల్లు ఇస్తాము అంటే చూస్తూ ఊరుకోము అన్నారు.ఒక్కో ఎమ్మెల్యేకు 3500 అంట ఎంపీ కోటా కింద 7 అసెంబ్లీలలో ఎన్ని ఇస్తారో చెప్పండి అన్నారు.ఎంపీ కోట కింద ఎన్ని ఇల్లు ఇస్తారో చెప్పాలన్నారు.ఈ విషయమైన సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ రాద్దానన్నారు.అర్హులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గం సభ్యులు పదాలుగా బాలరాజు,జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ కార్యదర్శి కిరణ్ రెడ్డి ,బీజేపీ నాయకులు పద్మజారెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూభారతి పైలెట్ మండలంగా గోపాల్ పేట ఎంపిక

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రెవెన్యూ సదస్సులకు పైలట్ ప్రాజెక్టుగా గోపాల్ పేట మండలాన్ని ఎంపిక భూ భారతి రెవెన్యూ సదస్సులకు సంబంధించి వనపర్తి జిల్లాలోని గోపాలపేట మండలాన్ని పైలెట్ మండలంగా గుర్తించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. మే, 5వ తేదీ నుండి 13 వ తేదీ వరకు గోపాల్ పేట మండలంలోని ( 9) గ్రామాల్లో షెడ్యూల్ వారిగా రెవెన్యూ అధికారులు సందర్శిస్తారనీ, రెండు బృందాలు వేరు వేరుగా సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామ ప్రజలకు భూ సమస్యలకు సంబంధించిన నమూనా దరఖాస్తులు ముందుగానే పంపిణీ చేస్తారని, దరఖాస్తులు సరిగ్గా పూరించి రెవెన్యూ సదస్సుకు వచ్చే అధికారులకు అందజేయాలని కోరారు. గోపాల్ పేట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం



**వంగూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని గాజర గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన కేశవుని కార్తీక్ తేజస్విని నిరుపేద కుటుంబాల విద్యార్థులను మన తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ శనివారం అభినందించి సన్మానించడం జరిగింది. దీంతోపాటు అదే గ్రామానికి చెందిన ఆరె కంటిలిప్సిక అంపని భాషని జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు శాలువాతోసత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా %జ%ఆయన మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఇంటర్

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల పరిధిలో ఉన్న కేజీబీవీ పాఠశాల పాఠశాల నుండి కాలేజీకి అప్ గ్రేడ్ అయినట్టు కేజీబీవీ ప్రత్యేక అధికారి మారుపాటి సైదా ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం నుంచి ఇంటర్ కోర్సులు సిఇసి ఎంపీహెచ్ డబ్ల్యూ గ్రూప్స్ ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఈ కళాశాలలో కేజీబీవీలో చదివిన విద్యార్థులకు మరియు తల్లిదండ్రులు లేని విద్యార్థులు, మండల విద్యార్థులకు మాత్రమే మొదటి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఎలాంటి ప్రవేశ పరీక్ష లేకుండానే అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాల కొరకు 8497989506 సంప్రదించాలని కోరారు.

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మన్యంకొండ గ్రామం లో నూతన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందించడం తో పాటు , లో ఓల్టేజ్ సమస్య లేకుండా విద్యుత్ ను నిరంతరం అందించేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ యొక్క విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం , విద్యుత్ కోతలు, లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా ఈ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు మేలు జరుగుతుంది అని ఆయన తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని గత ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అండగా ఉండేందుకే ఏకకాలంలో రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసి 25 లక్షల రైతు కుటుంబాలను రుణ విముక్తి చేశామని ఆయన గుర్తు చేశారు. మన్యంకొండ దేవాలయ అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, దినదినాభివృద్ధి చెందుతున్న మన్యంకొండ దేవాలయ అభివృద్ధి చేయుటకు 130 కోట్ల రూపాయల తో నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తునే ఉందని , అందులో భాగంగా గృహ జ్యోతి ద్వారా ప్రతి పేదింటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. అంతకుముందు మహబూబ్ నగర్ మండలం లోని రైతులు ఎమ్మెల్యే కి ఘనంగా స్వాగతం పలికారు. ఎడ్ల బండి పైన వేదిక వరకు గ్రంథాలయ సంస్థ చైర్మన్, ముడా చైర్మన్ మరియు రైతులతో కలిసి వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎస్ఈ పివి రమేష్ , డిఇ (ఆపరేషన్) లక్ష్మణ్, తహసీల్దార్ సుందర్ రావు, నాయకులు మల్లు అనిల్ రెడ్డి, అనిల్, సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, ఎన్ బాలయ్య, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, కె.మహేందర్ గౌడ్, ప్రవీణ్ కుమార్, పులిజాల రవికిరణ్, కురుమూర్తి , తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల వైఫల్యంతో యువశక్తి నిర్వీర్యం: ఏఐవైఎఫ్




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** దేశం, రాష్ట్రంలో పాలకుల వైఫల్యంతో విలువైన యువశక్తి నిర్వీర్యం అవుతోందని ఏఐవైఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కార్యాలయం వద్ద ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం జరిపారు. రమేష్ ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఇంచార్జ్ రమేష్ తో పాటు జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ఎండి కుతుబ్ మాట్లాడుతూ.. దేశంలో అత్యధికంగా యువకులు ఉన్నా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించి దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేయటంలో పాలకులు విఫలమయ్యారన్నారు. బిజెపి అధికారంలోకొచ్చి 11 ఏళ్లు అయిందన్నారు. తొలిసారి అధికారం లోకి రావడానికి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నరేంద్రమోడీ ఆశ చూపి నిరుద్యోగులతో ఓట్లు వేయించుకొని ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా మోసం చేశారన్నారు. స్వయం ఉపాధికి యువత సిద్ధంగా ఉన్న,యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకు రుణాలను ఇప్పించడం లేదన్నారు. ఉద్యోగ ఉపాధి లేక నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతున్నారన్నారు.ఈ వైపల్యం నుంచి యువత దృష్టిని మళ్లించేందుకు బిజెపి మతం, దేశభక్తి ముసుగులో రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలైనా54 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని సుమారు రెండు లక్షల ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఏఐవైఎఫ్ యువతకు ఉద్యోగం ఉపాధి కోసం పోరాడుతోందని,మతం, మూఢనమ్మకాలపై చైతన్యం కలిగించేందుకునిరంతరం కృషి చేస్తుందన్నారు. యువత ఏఐవైఎఫ్ లో చేరి హక్కుల కోసం పోరాడాలన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, ప్రధాన కార్యదర్శి కుతుబ్, నేతలు మహబూబ్, శ్రీకాంత్, చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలను యజమానులపై చర్యలు తీసుకోవాలి

### - ఇటుక బట్టి యజమానులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ప్రజా సంఘాల నేతలు.



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో అక్రమంగా ఇటుక బట్టీలను నిర్వహిస్తున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుమలగిద్ద గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం శనివారం రోజు జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒరిస్సా, బీహార్ తదితర దూరపు రాష్ట్రాల నుంచి అక్రమంగా వలస కార్మికులను దిగుమతి చేసుకొని పని చేయించుకుంటున్నారన్నారు. ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికులకు నివాసం, మంచినీరు, విద్య, వైద్యం తదితర కనీసమైన సౌకర్యాలు ఇటుక బట్టే యజమానులు కల్పించడం లో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారన్నారు. కూలికూడ అతి తక్కువ చెల్లిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. వ్యవసాయానికి యోగ్యమైన పొలాల్లో ఇటుక బట్టీలను నిర్వహించడం సబబు కాదన్నారు. పంట పొలాలకు తరలించాల్సిన చెరువులలో సారవంతమైన ఒండ్రు మట్టి ఇటుక బట్టర్లకు తరలించుకొని గుట్టలు గుట్టలుగా నిల్వచేసుకుంటున్నారన్నారు. నాలా ,వాల్టా,పర్యవరణ కాలుష్యం తదితర చట్టాలు ఉల్లంఘిస్తున్న ఇటుక బట్టి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి విన్నవించారు. ఈ విషయంపై సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎసిఎల్ మహబూబ్ నగర్ కి మీరు ఇచ్చిన దరఖాస్తును ఫార్వర్డ్ చేస్తున్నా మరికెల్లో నిర్వహిస్తున్న ఇటుక బట్టీల పై సమగ్ర విచారణ చేసి నివేదిక తెచ్చుకొని యజమానులు అక్రమంగా నిర్వాణ చేస్తుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

## గత బీఆర్ఎస్ పాలకులు ధరణి అనే మాయదారి చట్టాన్ని తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేసింది

(మొదటి పేజీ తరువాయి)

చట్టం అనేది అందరికీ సమానమని, ఇంతకు ముందు ధరణి చట్టాని అడ్డం పెట్టుకొని భూ ఆక్రమణలు జరిగాయని, వాటన్నింటిని భూ భారతి చట్టం ద్వారా సరిచేసి ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నంబావి, పానగల్ లో జరిగిన భూ కబ్జాలను తిరిగి ప్రభుత్వ భూమిగా గుర్తించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల పై ఉందన్నారు వరి కొనుగోలు పై మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వడ్లను తేమ శాతం చూసి సరిగ్గా ఉంటే వెంటనే తూకం చేసుకొని అక్కడే రసీదు ఇచ్చేయాలని అంతేతప్ప రైతు మిల్లుకు పోవాల్సిన అవసరం లేదన్నారు. తూకం చేసి రసీదు ఇచ్చాక ఒక్క గ్రాము తక్కువ అని చెప్పడానికి వీలు లేదని తెలిపారు. ఒకవేళ అలా జరగకుండా రైతు మిల్లుకు వెళ్లాలి, తరుగు తీయడం వంటివి చేస్తే కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు నిజాయితీగా అత్యంత పేదవారినే గుర్తించి అర్హులైన వారు పేర్లు సిఫారసు చేయాలని సూచించారు. సామాజిక అంశాలపై మంత్రి మాట్లాడుతూ పేదలు అనవసరంగా ఆర్భాటాలకు వెళ్లి అప్పుల బారిన కురుకుపోతున్నారని అన్నారు. పిల్లలకు ప్రైవేట్ విద్య, ప్రైవేట్ వైద్యం తో పాటు ప్రతి చిన్న దానికి ఫంక్షన్లు సంబరాలు చేస్తూ అప్పుల పాలవుతున్నారని ఈ మంచి పద్ధతి కాదని సూచించారు. అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకొని తప్పును సరి చేసే అవకాశం భూ భారతి చట్టంలో అవకాశం ఉందన్నారు. ఇతరుల భూ రికార్డులు కావాలి అనుకుంటే తహసిల్దార్ సర్టిఫై తో వివరాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. అంతకుముందు భూ భారతి చట్టం గురించి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. డి.సి.సి.సి.బి జిల్లా అధ్యక్షులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ సైతం చట్టం గురించి ప్రజలకు వివరించారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నిధులు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ మంత్రిని కోరారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇంచార్జ్ యాదయ్య, డి ఆర్ డి ఓ పిడి ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, తహసిల్దార్, ఎంపీడీఓ, మాజీ మండల ప్రజా ప్రతినిధులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి - తహసిల్దార్, ఎంపీడీఓ





**నవాబుపేట్ మేజర్ న్యూస్:** యాసంగి వరి ధాన్యమును రైతు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా ధాన్యం కొనుగోలు చేయాలని, మండల తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో జయరాం నాయక్ లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొల్లూరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ శ్రీనివాసులు,చౌడూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో జయరాం నాయక్ లు సందర్శిం చారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని,రైతులు ధాన్యంలో తేమశాతాన్ని క్యాలిక్యులేటర్ మీటర్లతో పరిశీలించి నాణ్యమైన ధాన్యాన్ని సేకరించి,రైస్ మిల్లులకు తరలించాలని,సే ఎకరించిన ధాన్యం యొక్క వివరాలను రిజిస్టర్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని,రైతులు కూడా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఆరబెట్టుకొని,బస్తాలలో నింపాలని,ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు.

## ఉచిత సమ్మర్ క్యాంప్ ప్రారంభం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంప్ ను పట్టణంలోని టిఎస్ యుటిఎఫ్ భవనంలో శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి బాలోత్సవ కమిటీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ ఆర్. లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై క్యాంపు ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విజ్ఞానం వినోదం వికాసం అందించాలనే సంకల్పంతో క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు క్యాంపు కొనసాగుతుందని కల్వకుర్తి బాలోత్సవ కమిటీ చైర్మన్ తెలగమల్ల చెన్నయ్య, కో చైర్మన్ టి. వెంకటయ్య లు తెలిపారు. ఈ క్యాంపులో తెలుగు, ఇంగ్లీష్, గణితం బోధనతోపాటు పాటలు, పద్యాలు, మ్యాజిక్ షో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే, పద్మ, సి, పాండయ్య, జి, పవన్, ఎ, వెంకటేశ్వర్లు, ఏ, చిన్నయ్య, వై, పద్మ, నెహ్రూ ప్రసాద్, జంగయ్య, విజయ్ కుమార్, ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ వెంకటేశ్వర్లు, విశ్రాంత ఉపాధ్యాయులు ఏపీ మల్లయ్య, పి, పరశురాములు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## హిందూ స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** హిందూ స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని కోరుతూ శనివారం బిజెపి నాయకులు కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోని హిందూ స్మశానవాటికలను పట్టించుకోవడం లేదని, కనీస సదుపాయాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, స్మశాన వాటికలకు లైట్లు, నీళ్లు, సరిగ్గా లేవని అదేవిధంగా దుస్తులు మార్చుకునేందుకు గదులు కూడా లేవని కమిషనర్ కు వివరించారు, హిందూ స్మశాన వాటికలు కంప చెట్లతో నిండిపోయాయని వారు పేర్కొన్నారు, కల్వకుర్తి పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు అవసరాలకోసం 10 ఎకరాలలో అన్ని హంగులతో నూతనంగా స్మశానవాటికను నిర్మించాలని బీజేపీ నాయకులు కమిషనర్ కోరారు. వినతి ఇచ్చిన వారిలో నాయకులు మొగిలి దుర్గాప్రసాద్, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నరేడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, సూర్య కృష్ణ గౌడ్, గన్నోజు బాబిదేవ్ తదితరులు ఉన్నారు.

## వడదెబ్బ బారిన పడకుండా జిల్లా ప్రజలు జాగ్రత్తలు వహించాలి : జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వడదెబ్బ బారిన పడకుండా జిల్లా ప్రజలు జాగ్రత్తలు వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ సూచించారు. మండుటెండల వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండ ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారి వారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాల కంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం వేళలోనే పనులు చేసేలా, పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీటి వసతి, వారికోసం నీడనిచ్చే టెంట్లు ఏర్పాటు చేసే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీ.హెచ్.సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## అడ్డాకులలో జోరుగా వరి ధాన్యం కొనుగోలు



**అడ్డాకుల,మేజర్ న్యూస్:** పండించిన వరి ధాన్యాన్ని రైతులు దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు జోరుగా ధాన్యం విక్రయిస్తున్నారు. అడ్డాకుల మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో 8, సింగిల్ విండో ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తుండగా, సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అడ్డాకుల, చిన్నమునుగాల్ చెడ్, రాచాల, కందూరు గ్రామాల నుండి 333 మంది రైతుల ద్వారా 65,895 బ్యాగులతో 2035.8 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి సివిల్ సప్లై అధికారులకు షిఫ్ట్ చేయడం జరిగింది, అదేవిధంగా ఐకేపీ ఆధ్వర్యంలో 607 మంది రైతుల ద్వారా 87,486 బ్యాగులతో 3499 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. స్థానిక లక్ష్మి నరసింహ, రామాంజనేయ రైస్ మిల్లులకు కేఎన్ఎం, బీపీటీ, ఆర్ఎన్ఆర్, నాన్ బీపీటీ వరి ధాన్యాన్ని తరలిస్తున్నారు. కాగా ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరి ధాన్యం కొంత తడవడంతో మిల్లర్లు ధాన్యాన్ని దించుకోవడానికి నిరాకరించడంతో కొంతమంది రైతులు దూరప్రాంతాలకు వెళ్లి 2 నుంచి 4 కిలోల కటింగ్ తో ధాన్యాన్ని అమ్ముకోవడం జరిగింది. కాగా ఇటీవల లక్ష్మీ నరసింహ రైస్ మిల్లును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యాన్ని మిల్లుకు తీసుకువచ్చేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాగా వరి ధాన్యం కేంద్రాలకు సివిల్ సప్లై అధికారులు సకాలంలో లారీలను, డీసీఎంలను పంపాలని, ఎండల నుండి రక్షణ కోసం టెంటులు వేయాలని కోరారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### - సిద్దాల హనుమంతు సంస్కృత వేదిక అధ్యక్షులు బెక్కం జనార్ధన్




**పాలమూరు మేజర్ న్యూస్:** ధనవంతులకు మాత్రమే చదువుకునే అవకాశం ఉన్న నిజాం నిరంకుశ పాలనలో పేదలకు చదువు ఆవశ్యకతను గుర్తు చేస్తూ పల్లెటూరు పిల్లగాడ.... పశువుల గాసే మొనగాడ అంటూ ఎన్నో పాటలు రాసిన సుద్దాల హనుమంతు స్ఫూర్తితో పేద విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సుద్దాల హనుమంతు సంస్కృతిక వేదిక అధ్యక్షులు బెక్కం జనార్ధన్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఏ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమ్మర్ క్యాంపు ప్రారంభించి మాట్లాడారు. గాలి, ఆహారం మాదిరి సమాజంలో ప్రతి ఒక్కరికి చదువే ముఖ్యం అన్నారు. విద్యా,విజ్ఞానం,వినోదం వంటి రంగాల్లో విద్యార్థులకు సృజనాత్మకతను పెంచేందుకు సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. పేద విద్యార్థుల కోసం శిక్షణ ఇచ్చేందుకు తమ విలువైన సమయం త్యాగం చేసి ముందుకు వచ్చిన గణితం, ఆంగ్లం, నృత్యం, చిత్రలేఖనం గురువులకు అభినందనలు తెలిపారు. డబ్బు ఉన్నవారికే చదువు అందుతున్న నేటి రోజుల్లో విద్యార్థులకు బేసిక్స్ నేర్పించాలనే ఉద్దేశంతో క్యాంపు ఏర్పాటు చేశామని వేదిక ప్రధాన కార్యదర్శి కురుమూర్తి అన్నారు. 15 రోజులపాటు కొనసాగే శిబిరంలో అన్ని అంశాలు నేర్చుకొని గొప్ప స్థాయికి ఎదగాలని చెప్పారు. కార్యక్రమంలో సుద్దాల హనుమంత సంస్కృతిక వేదిక ప్రతినిధులు కురుమయ్య, ప్రమోద్ కుమార్, ప్రశాంత్, ఉపాధ్యాయులు ఎన్ వెంకటేష్, శంకర్, మౌనిక పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### - రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకట్ రెడ్డి





**గోపాలపేట మేజర్ న్యూస్ :** తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు శనివారం బిజెపి మండల కమిటీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అధ్యక్షత వహించిన బిజెపి మండల కమిటీ నియమాకానికి సంబంధించి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు రైతులకు జరుగుతున్న ఇబ్బందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు అంతకుముందుకు సమావేశంలో మాట్లాడుతూపార్టీ బలోపేతానికి మండలంలోని ప్రతి గ్రామం నుంచి కమిటీలో పాలుపంచుకోవాలని సూచించారు అన్ని వర్గాలకు చెందిన కార్యకర్తలు సభ్యులుగా ఉండాలని తెలిపారు మండల కమిటీలో పోటీ పడవలసిన వారు నామినేషన్ పత్రాలు సమర్పించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు నారాయణ యాదవ్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్ కుమార్ అరవింద్ రెడ్డి నాగరాజు ఎస్ సి మోర్చా మండల అధ్యక్షుడు నారాయణ శివకుమార్ తదితరులున్నారు.

**IN THE COURT OF DISTRICT CONSUMER DESPUTES REDRESSAL COMMISSION AT MAHABUBNAGAR**
CC No. 89 of 2024
Between
Pakiraiah S/o Sayanna,
…Complainant
And
1. Akshara Chit Funds Private Limited, Mahabubnagar represented by it's Foreman
….. Opposite party No.1
To
1. Akshara Chit Funds Private Limited, H.No.55-1-9, 1st Floor, Laxminagar, Opp:Padmavathi Colony Bus Stop, Hyderabad Road, Mahabubnagar- 509 001 rep. by it's Foreman
…..Opposite Party No.1
Take notice of the fact that the above case is filed by the complainant u/s 35 of the Consumer Protection Act 2019 against you ie., the opposite party No.1 above. The above case stands posted on 23-05-2025 before this Hon'ble Commission for your appearance. Hence it is hereby directed to appear you before this Hon'ble Commission on thy said date ie., on 23-05-2025 at10:30 am in person or through an Advocate without fail. Otherwise the matter will be decided against you on the material facts available on record.
"BY THE ORDER OF THE COMMISSION"
**AAKYAPOGU ADAMS**
**Advocate**
**Office H.No.1-6-67/5, 1st Floor, Naaz Complex, Yerra Satyam X Roads, Mahabubngar - 509 001**
**Cell 9440546983**

## బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**కోస్గి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామం నుండి పీసీ తండా వరకు గలరోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డిలు భూమిపూజ చేశారు. మీర్జాపూర్ నుండి పీసీ తండా వరకు వున్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మాణం చేయనున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్ల నిర్మాణం చేస్తుందని, మండలని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి అనేక నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చెర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి,నాయకులు హన్మంత్ రెడ్డి, అన్న కిష్టప్ప, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రఘువీర్ యాదవ్ అడ్వకేట్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జర్నలిస్ట్ సోదరులందరికీ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రఘువీర్ యాదవ్ అడ్వకేట్ శనివారం రోజు మే 3న ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ సందర్భం వారు మాట్లాడుతూ స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ఉండాలన్న ఉద్దేశంతో 1993 మే 3 వ తేదీన పత్రికా స్వేచ్ఛ దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో నిర్ణయించడం పత్రికా స్వేచ్ఛ కున్న ప్రాధాన్యతను సూచిస్తుంది అన్నారు. 1.శాసన నిర్వాహక వ్యవస్థ, 2.కార్యనిర్వాహక వ్యవస్థ , 3. న్యాయవ్యవస్థ లు భారత ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలు అయితే కనిపించని ఆ నాలుగవ స్తంభమే( పోర్త్ స్టేట్ ) గా పిలవబడే పాత్రికేయ వ్యవస్థ అన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి జంకు బొంకు లేకుండా ప్రలోభాలకు లోను కాకుండా నారాయణపేట జిల్లాకు ఒక ప్రత్యేక గుర్తింపు తేవాలని సమాజాభివృద్ధికి తోడ్పాటునందించేలా ఉపయోగించాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న పత్రికా స్వేచ్ఛను అంచనా వేయడం దానిని రక్షించడం , విధుల్లో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు నివాళి అర్పించడం , అనేవి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం లక్ష్యాలు జర్నలిజం వృత్తిలో ఉంటూ సమాజాభివృద్ధికి పాటుపడే ప్రతి జర్నలిస్టు సోదరుడికి పాత్రికేయ మిత్రులందరికీ, నారాయణపేట ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ, జిల్లాలోని వివిధ వర్కింగ్ జర్నలిస్టుల సంఘాల సభ్యులందరికీ ఒక మాజీ పాత్రికేయుని గా న్యాయవాదిగా భారతీయ జనతా పార్టీ నాయకునిగా పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నారు.

## ఈనెల 7న చండీహెూమం, శివపార్వతుల కళ్యాణం

### -నిర్వాహకులు పూఛ్చ రామకృష్ణ శర్మ, అనురూప్ శర్మ



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** లోక కళ్యాణార్థమై ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండుటకు తాడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ ఆవరణ లో శ్రీ పుచ్చ రామకృష్ణ,అనురూప్ శర్మ వారి ఆధ్వర్యంలో ఈ నెల 4 నుండి 7వరకు ప్రత్యేకంగాసామూహిక హెూమ పూజలు నిర్వహిస్తున్నట్లు వేద పురోహితులు పూచ్చా రామకృష్ణ శర్మ,పి.అనురూప్ శర్మలు తెలిపారు. ఈనెల 4న ఆదివారం నాడు సాయంత్రం ఐదు గంటలకు తోరణా బంధనం,గణపతి పూజ గ్రామదేవతల దర్శనం ఉన్నట్లు తెలిపారు.ఈనెల 5న సోమవారం నాడు ఉదయం 8 గంటలకు గురు వందనం,గణపతి పూజ గోపూజ, రక్షాబంధనం, స్వస్తివాచనం ప్రత్యేక పూజలు మధ్యాహ్నా వరకు ఉన్నట్లు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు సామూహిక రుద్రాభిషేకం పరమశివునికి, కుంకుమార్చన, మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాదాలు వితరణ ఉన్నట్టు తెలిపారు. ఈనెల 6న మంగళవారం నాడు ఉదయం 8 గంటలకు గురువందనం గణపతి పూజ,యాగశాల ప్రవేశం ప్రాతఃకాల పూజలు, రుద్ర చంటి పారాయణం సుబ్రహ్మణ్యస్వామి ఆంజనేయ స్వామికి రుద్ర పురుష సూక్త మన్యుసూక్త హెూమములు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 7గంటలకు ప్రదోష పూజ, రాజోపచార పూజ మంత్రపుష్పం తీర్థప్రసాదాలు పంపినట్టు తెలిపారు.ఈనెల 7న బుధవారం నాడు ఉదయం అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు,9 గంటలకు అమ్మవారికి ప్రత్యేకంగా రుద్ర చండీ హెూమం సామూహికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చండీ హెూమం పూర్ణాహుతి అనంతరం 11 గంటలకు శ్రీ ఆది దంపతులు శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం వేదమూర్తులైన వేద బ్రాహ్మణ అర్చక బృందంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనంతో పాటు తీర్థప్రసాదరపు పంపిన అనంతరం సామూహికంగా అన్న ప్రసాద వితరణ భక్తులకు ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక పూజలలోపాల్గొనే భక్తులు మరియు స్వామి అమ్మవార్లను దర్శించుకునేవారు నేరుగా లేదా ఈ క్రింది నెంబర్ నిర్వహకులను 8790187757, 9010777344 సంప్రదించాలని సూచించారు.

## వేసవి దుక్కులతో లాభాలెన్నో భూసారం పెరిగే అవకాశం

### -అధికారుల సూచనలు పాటిస్తే పంట దిగుబడును అధికం



**మల్దకల్ మేజర్ న్యూస్:** వేసవి దుక్కులతో పంట పొలాలకు మేలు కలగడంతో పాటు రైతుకు అధిక దిగుబడులు అందుతాయి. రైతులు అధికారుల సూచనలు పాటిస్తూ అటు భూసారాన్ని ఇటు పంట దిగుబడులను పెంచుకునే అవకాశం అధికంగా ఉంటుంది. ఏప్రిల్ చివరి వారం నుండి మే నెల చివరి వరకు పంటల సాగుకు ముందు వేసవి దిక్కులు పంట దిగుబడులపై ప్రభావం చూపుతాయి. పంట దిగుబడులలో వేసవి దుక్కులు ప్రధానమైనవి వేసవిలలో పంటలను లోతుగా దున్నడం వల్ల భూమి గులబారడంతో పాటు భూమిలో దాగున్న శత్రువు పురుగులు నశించి పంటలకు మేలు కలిగించే మిత్ర పురుగులు అభివృద్ధి చెందుతాయి. వేసవి దుక్కులతో నేల గుల్ల భారీ నీటిని వల్ల శాతం పెరుగుతుంది. వేసవి దుక్కులు లోతుగా దున్నడంవల్ల భూమిల్లోనే పరలో పగిలి నేల గుల్ల భారీ విత్తనాలు విత్తెందుకు అనువుగా మారుతుంది. మొక్కలు సునయంగా నేలల్లోకి చొచ్చుకు పోయి వేరు వ్యవస్థ విస్తరించి మొక్క ఎదుగుదలకు దోహదపడుతాయి. వీలైనంత పోషకాలు, తేమ సమకూరుతాయి పంటలకు మేలు చేసే సూక్ష్మజీవుల అభివృద్ధి చెందడానికి వేసవి దిక్కులు దోహదపడతాయి. ఆకులు చెత్త చెదారం భూమిలో కలిసిపోయే సేంద్రీయ ఎరువుగా మారే భూమికి మరింత బలం చేకూర్చి పంట దిగుబడులను పెంచుతాయి. వేసవి దుక్కులకు ఇది అనువైన సమయం..రాజశేఖర్ వ్యవసాయ శాఖ అధికారి మల్దకల్...వేసవి దిక్కులు దున్నుకోవడానికి ఇది అనువైన సమయం. మే నేలఖరులోగా పంట పొలాలలో వేసవి దుక్కులు దున్నుకొని వ్యవసాయ భూములు సిద్ధం చేసుకోవాలి. మే చివరికాల వర్షాలు పడే అవకాశాలు ఉంటుందన్న రైతులు సన్నద్ధం కావాలి. వేసవి దుక్కులు దున్నడంవల్ల భూములు గుల్లబారి విత్తనాలు నాటేందుకు అనుకూలంగా మారి మొక్కకు కావలసిన పోషకాలు అంది పంట దిగుబడులు ఆశించిన ఫలితాలను అందిస్తాయి.

## ఘనంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి స్వర్ణోత్సవ సంబరాలు

### - మక్తల్‌కు చెందిన అన్నదాతలను, నీ ఘనమే నా ప్రాణం, ఇంటింటి భజన భక్తులకు ఘన సన్మానం





**మక్తల్ మేజర్ న్యూస్ :** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో 50 వేదికలు పూర్తి చేసుకున్న స్వర్ణోత్సవ సంబరాలలో భాగంగా శనివారం హైదరాబాదు లోని కొత్తపేట్ దిల్సుఖ్ నగర్ లో గల బాబు జగ్జీవన్ రామ్ ఆడిటోరియంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి స్వర్ణోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి విచ్చేసినటువంటి నీ ఘనమే నా ప్రాణం భజన భక్తులు ఇంటింట భజన మా ఇంట్లో భజన కార్యక్రమం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినటువంటి భక్తులను అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజేష్ పాండే గురుస్వామి, గౌరవ సలహాదారులు పి కేశవ శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిస్తూ మెమొంటోలను అయ్యప్ప స్వామి సాహిత్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్ దేశ్ పాండే గురుస్వామి మాట్లాడుతూ నీ ఘనమే నా ప్రాణం కార్యక్రమం భాగంగా నిరంతరం 12 గంటల భజన కార్యక్రమం మొదటిసారిగా ప్రారంభించినప్పుడు అందరూ ఇది సాధ్యమేనా అంటూ ఆశ్చర్యపోయారని తెలిపారు. నేడు ఇదే కార్యక్రమాన్ని ఏమాత్రం సమయం లేకుండా కేవలం 12 గంటలే కాక 18 గంటలు 24 గంటలు 36 గంటలు సైతం నిర్వహించిన సందర్భాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇంతటి దివ్యంగా జరిగినటువంటి ఇట్టి కార్యక్రమానికి 50 వేదికలు పూర్తి చేసుకోవడం ఇట్టి విజయానికి అయ్యప్ప స్వామి భక్తులు మాత్రమేనని ఇట్టి విషయాన్ని నేను సగరవంగా తెలియజేస్తున్నానని రాజ్ దేశ్ పాండే గురు స్వామి తెలియజేశారు. ఇలా నీ గానమే నా ప్రాణం ఇంటింటా భజన అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినటువంటి నిర్వాహకులను రాజ్ దేశ్ పాండే గురుస్వామి, కేశవ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరిస్తూ మెమొంటోలను బహుకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మక్తల్ జక్లేర్ గుడిగండ్లకు సంబంధించిన గురు స్వాములు అశోక్ గురు స్వామి,చంద్రకాంత్ గౌడ్ గురు స్వామి, అనిల్ గురు స్వామి,టీఎన్ బాబు గురు స్వామి, పాదయాత్ర రాజు గురుస్వామి, కావలి ఆంజనేయులు గురు స్వామి,సిద్దు గురు స్వామి, విజయ్ గురుస్వామి, అంజయ్య ఆచారి పాల్గొన్నారు.

## చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** బ్యాంకు వారు, ఫైనాన్స్ సంస్థలు మరియు ఇతరులు, కోర్టులలో వేసిన చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ 09.06.2025 నుండి 14.06.2025 వరకు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా 05.05.2025 నుంచి 19.05.2025 వరకు ముందస్తు లోక్ అదాలత్ జిల్లా లోని అన్ని కోర్టు లలో నిర్వహించడం జరుగుతుంది అని, కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఎం. ఆర్. సునీత జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్, వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ తెలిపారు. లోక్ అదాలత్ లలో ఇరువర్గాలు కానీ కేసులలో ఉన్న ఏ ఒక్క వ్యక్తి గాని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించి మేము కేసును రాజీ పరుచుకోవాలని కోరుకుంటున్నాము అని తెలియజేస్తే న్యాయ సేవా అధికార సంస్థ వారికి సంబంధించిన కేసు వివరాలు తెలుసుకొని వారి కేసును ఏ కోర్టులో ఉన్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు తెప్పించుకొని ఆ కేసులలో ఉన్న ఇరవర్గాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి పిలిపించి ఇరువర్గాల సమక్షంలో మరియు వారి న్యాయవాదుల సమక్షంలో లేదా మధ్యవర్తిత్వము నిర్వహించి వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారము కనుగొనడానికి ప్రయత్నం చేసి ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వకంగా రాసి ఇరు వర్గాలకి అవార్డు రూపంలో కేసు పూర్తయినట్టుగా అవార్డు కాపీని తక్షణమే అందజేసేట్టుగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కృషి చేస్తుందని తెలియజేశారు. పై ప్రత్యేక లోకదాలతులలో ఎవరైనా కక్షిదారులు డబ్బులు పూర్తిగా చెల్లించాటానికి సిద్ధంగా లేకపోయినట్లయితే కేసు వేసిన వ్యక్తిని ఒప్పించి కొన్ని వాయిదాలలో చెక్ అమౌంట్ చెల్లించే విధంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మధ్యవర్తులు కృషి చేస్తారని, కావున చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోకాదాలత్ లని పై తేదీలలో సద్వినియోగం చేసుకోవాలి అని కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు.

## మాజీ చీఫ్ ఇంజనీర్ జగదీశ్వర్ రెడ్డి. సత్యరెడ్డిలను ఆదర్శంగా తీసుకొని గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**పెద్దమందడి మేజర్ న్యూస్ :** గ్రామాలలో నేరాలను అదుపు చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామాల్లో ఆర్థికంగా ముందు వరసలో ఉన్న వారు ముందుకు రావాలని అమ్మపల్లి గ్రామంలో 10 సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన మాజీ చీఫ్ ఇంజనీర్ భూమిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి. జి సత్యరెడ్డి లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు .పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో పెద్దమందడి ఎస్సై, శివకుమార్ చొరవతో అమ్మపల్లి గ్రామస్తులైన మాజీ చీఫ్ ఇంజనీర్ భూమిరెడ్డి జగదేశ్వర్ రెడ్డి, జి సత్యారెడ్డి మరియు గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను 10 అధునాతన సీసీ కెమెరాలను అమ్మపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు,ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు షాపుల యాజమాన్యాలు,వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు మరియు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు.కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలో ఏర్పాటుకు సహకరించిన అమ్మపల్లి గ్రామస్తులైన జగదేశ్వర్ రెడ్డి, సత్యారెడ్డి జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ,రాంబాబు, పెద్దమందడి ఎస్సై, శివకుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సాక్యూట్ తో కాలిపోయిన ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గంలోని కేటీ దొడ్డి మండల కేంద్రంలోని అబేధ బేగం భర్త బందే నవాజ్ నివాసంలో చెప్పుల షావు, లేడీస్ కార్నర్ నిర్వహిస్తూ జీవనం గడుపున్న వీరు నిన్న కూతురు వివాహం గద్వాల పట్టణంలో ఉండగా కుటుంబ సభ్యులందరు గద్వాలలో ఉండగా కరెంట్ షాట్ సాక్యూట్ కు గురి కావడంతో ఇల్లు దుకాణాలు కాలిపోయి 12లక్షల వరకు నష్టం జరిగిన విషయం తెలిసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి కేటీ దొడ్డి గ్రామంలోని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగినది భారీ నష్టం జరిగి నష్టపోయిన కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయం చేసి, ప్రభుత్వం తరుపున నష్ట పరిహారం అందే విదంగా చుస్తామని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు అదే విదంగా తాత్కాలికంగా పలు సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేటీ దొడ్డి మండల నాయకులు, కేటీ దొడ్డి ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## 5 నుండి 13వ తేదీ వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలోని గ్రామాలలో 5 తేదీ నుండి 13వ తేదీ వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడును తాసిల్దార్ పాండు ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు భూ సమస్యల గురించి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు 5 న చెన్నూరు జయన్న తిరుమలాపురం 6వ తేదీ న తాడిపర్తి మున్ననూరు 7 తేదీన చాకల్ పల్లి పోలికే పాడు, 8,9 తేదీన ఏదుట్ల, 12,13 తేదీన గోపాలపేట బుద్ధారం గ్రామాల్లో నిర్వహించబడును తహసిల్దార్ తెలిపారు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొనాలని కోరారు.

## జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తికి పూల మొక్కను అందజేసి కలెక్టర్



**గద్వాల మేజర్ న్యూస్:** శనివారం గద్వాల్ కోర్ట్ నందు ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తిగా భాద్యతలు చేపట్టిన ఎన్.ప్రేమలత ని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. ప్రేమలత గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రధాన జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తిగా పనిచేశారు. గద్వాల్ జిల్లాలో ఈ పదవిలో ఉన్న కె. కుషా బదిలీ కావడంతో ఆమెను ఈ స్థానానికి నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు, అధికారులు హాజరయ్యారు.

## పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ సందర్శన కార్యక్రమం జరుగుతోంది. ఈ సందర్భంగా పాఠశాలను అధికారులు ఏ సి ఓ రాజేంద్రప్రసాద్ మరియు మధ్యాహ్న భోజనం అధికారి యాదవ్ శెట్టి అకస్మిక తనిఖీ చేసి,బోజన తదితర వివరాలు అడిగితెలుసుకున్నారు. అధికారులు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జిహెచ్ఎం అశోక్, అమృతమ్మ ,శ్రీనివాస్ రెడ్డి ,శంభు లింగం వెంకటప్ప పాల్గొన్నారు.

## నారాయణ పేట ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలి : ఆర్డీఓ రామచంద్రనాయక్.



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చాలని ఆర్డీఓ రామచంద్ర నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని అన్ని ప్రాంతాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిషేధం పై విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. గతంతో పోలిస్తే డ్రగ్స్ కేసులు చాలా తక్కువ అయ్యాయని ఆయన తెలిపారు. టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టడం జరిగిందని డిఎస్పీ వివరించారు. కేవలం పోలీసు శాఖ మాత్రమే కాకుండా ఆబ్కారీ శాఖ అధికారులు కూడా మాదకద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్డీఓ సూచించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి నేతత్వంలోనూ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. గతంలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించామని, ప్రస్తుతం పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు ఉన్నాయని, జూన్ లో మళ్ళీ నిర్వహిస్తామని డిఐఈఓ సుదర్శన్ తెలిపారు. జిల్లా వైద్యశాఖ అధికారులు సైతం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల నెలవారి సమావేశాలలో డ్రగ్స్ నిషేధం గురించి తెలిపి క్షేత్రస్థాయిలో వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా తగినచర్యలు తీసుకోవాలన్నారు. ఇక ముందు జరిగే యాంటి నార్కోటిక్ సమావేశాలకు ఆయా శాఖల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిషేధంపై నిర్వహించిన కార్యక్రమాల నివేదికను తయారుచేసి తీసుకురావాలని ఆర్డీఓ ఆదేశించారు. మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా నిషేధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఆర్డీఓ కోరారు. టీజీ యాంటీ నార్కోటిక్ బ్యూరో డి.ఎస్.పి బుచ్చయ్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిషేధానికి సంబంధించిన శాఖల జిల్లా స్థాయి అధికారులతో యాంటి నార్కోటిక్ నారాయణపేట పేరిట ఒక వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి ప్రతి నెల జరిగే యాంటి నార్కోటిక్ మీటింగ్ లలో నమోదు చేసిన మినిట్స్ ను ఇన్ టైంలో అప్ లోడ్ చేయాలని కోరారు. సమావేశాల్లో చర్చించిన అంశాలు, డ్రగ్స్ నిషేధానికి శాఖల వారీగా తీసుకున్న చర్యలను గ్రూప్ లో షేర్ చేయాలని సూచించారు. ఏమైనా మత్తు పదార్థాలు దొరికితే అవి ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయనే కోణంలో విచారణ చేయాలని చెప్పారు. కల్తీ కల్లుకు వినియోగించే ఆల్ఫోజోలం జిల్లాలో ఎక్కడైనా సరఫరా అవుతుందా అని నిఘా పెట్టాలన్నారు. కల్లు కాంపౌండ్లను కూడా తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘా గాంధీ, డ్రగ్ ఇన్స్ స్పెక్టర్ వినయ్ కుమార్, ఎక్సైజ్ సీఐలు పురుషోత్తం రెడ్డి, గురువయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి భిక్షపతి, సి సెక్షన్ అధికారిని పాల్గొన్నారు. చివరగా టీ జీ యాంటి నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో డ్రగ్స్ నిషేధం పై అవగాహన కల్పించేందుకు ముద్రించిన వాల్ పోస్టర్లను అధికారులు ఆవిష్కరించారు.

## అంగన్వాడీ ఉద్యోగులకు బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలి.

### - అంగన్వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి జయమ్మ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అంగన్వాడీ ఉద్యోగులకు బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం అంగన్వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు ఆధ్వర్యంలో కల్వకుర్తి లోని ఆర్డిఓ కార్యాలయంలో ఆర్టీవో శ్రీను నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి జయమ్మ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు ప్రభుత్వం మే నెల అంతా టీచర్స్ కు ఆయాలకు ఒకేసారి సెలవులు ఇవ్వడం జరిగిందన్నారు, గతంలో 15 రోజులు టీచర్ కు, సెకండ్ 15 రోజులు ఆయాలకు సెలవులు ఇచ్చేవారని ప్రస్తుతం ఇద్దరికి మే నెల అంతా సెలవులు ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు, అంతేకాకుండా ఐసిడిఎస్ స్కీము పరిధిలోకి రాని పనులు చేయకూడదని ఎలక్షన్ కు సంబంధించిన బిఎల్ఓ డ్యూటీలు, ఇతర సర్వేలు చేయడం వల్ల రెగ్యులర్ గా చేస్తున్న విధులకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. ఐసిడిఎస్ డైరెక్ట రేట్ నుండి స్కీముకు సంబంధం లేని పనులు చేయకూడదని సర్క్యులర్ ఉందని అన్నారు. పిల్లలకు బాలింతలకు కిషోర బాలికలకు గర్భిణీలకు అందించే సేవలకు న్యాయం చేయలేమని, కొంతమంది వయసురీత్యా కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు, బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని కల్వకుర్తి ఆర్డీవో కోరారు, వినతిపత్రం వచ్చిన వారిలో నిర్మలమ్మ, పద్మ ,జ్యోతి, సునిత, సాహితి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఉన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కొత్త వస్త్రం : ప్రారంభోత్సవం కోసం ఎదురుచూపులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని నారాయణపేట మలుపు వద్ద అంబేద్కర్ సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ఇటీవల కురిసిన తీవ్రమైన గాలివానల కారణంగా విగ్రహానికి కప్పిన వస్త్రం చిరిగిపోయింది. ఈ విషయాన్ని కొందరు యువకులు సోషల్ మీడియాలో ఫోటోలతో సహా పోస్ట్ చేస్తూ, విగ్రహానికి తిరిగి కొత్త వస్త్రం ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన కర్రెం స్వామి, నర్సిములు తమ సొంత ఖర్చులతో నూతన వస్త్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని వారు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఇప్పటికైనా విగ్రహం ఏర్పాటు చేసిన వారు స్పందించి, త్వరలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. చాలా కాలంగా ప్రారంభోత్సవానికి ఎదురుచూస్తున్న ఈ విగ్రహానికి చిరిగిన వస్త్రం ఉండటం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా సంబంధిత విగ్రహ ఏర్పాటుదారులు స్పందించి, త్వరలో విగ్రహాన్ని ఆవిష్కరంచాలని కోరుతున్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి గొప్ప నాయకుని విగ్రహం ఆవిష్కరణకు నోచుకోకపోవడం ఆయన పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ విగ్రహానికి ఘనంగా ప్రారంభోత్సవం జరుగుతుందని స్థానికులు ఆశిస్తున్నారు.

## నలభై ఏండ్ల బీఎస్పీ పోరాటమే బీసీ కులగణన : బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**మక్తల్ మేజర్‌న్యూస్:** నలభై ఏండ్ల బీఎస్పీ పోరాటమే నేడు బీసీ కులగణకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నాదని బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు బీసీ రిజర్వేషన్ల కోసం,కుల గణన కోసం బీఎస్పీ పోరాటానికి తలొగ్గి నాటి ప్రభుత్వం మండల్ కమీషన్ వేస్తే బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా బీజేపీ కమండల్ ఉద్యమాన్ని చేసిందని గుర్తు చేశారు.బీజేపీ మొదటి నుండి బీసీ, రిజర్వేషన్లకు, కుల గణనకు వ్యతిరేకమన్నారు. కాకా కాలేల్కర్ కమీషన్ రిపోర్టును తొక్కి పెట్టి బీసీలకు కాంగ్రెస్ పార్టీ తీరని అన్యాయం చేసిన విషయం బీసీ సమాజం మర్చిపోకూడదన్నారు. నేడు ఓట్ల కోసం బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు డ్రామా రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు.కుల గణన పారదర్శకంగా నిర్వహించి బీసీ రిజర్వేషన్లను 60 శాతానికి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు సమాజిక న్యాయం,అధికారంలో సమనా వాటా కేవలం బీఎస్పీ మాత్రమే ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్, మక్తల్ అసెంబ్లీ ఇంచార్జీ పాలెం వెంకటయ్య,అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి,సోషల్ మీడియా ఇంచార్జీ అశోక్, మక్తల్ మండల అద్యక్షులు పరుశురాం,కృష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్,బీఎస్పీ నాయకులు ఎర్ర కృష్ణ, వెంకటయ్య ముదిరాజ్,నర్సింలు,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకుడు



**అడ్డాకుల మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ధానమశన్న భార్య రాధమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది అడ్డాకుల లోని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న రాధమ్మను శనివారము కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఖాజామైనొద్దీన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం అందించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భీమన్న యాదవ్, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ పియు కమిటీ



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మహబూబ్ నగర్ శాసనసభ్యులు యేన్నం శ్రీనివాస్ రెడ్డి కి శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పియు అధ్యక్ష కార్యదర్శులు బత్తిని రాము రాజేష్ యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో యూనివర్సిటీలోని కొంత భూభాగాన్ని నేషనల్ హైవే వారు తీసుకోవడం జరిగిందని అదేవిధంగా సబ్ స్టేషన్ కోసం మరికొంత భూమిని తీసుకున్నారని కాబట్టి గర్ల్స్ హాస్టల్ ప్ర పక్కల స్థలాన్ని లా మరియు ఇంజనీరింగ్ కళాశాలలు, హాస్టల్ భవనాలు ఇతర నిర్మాణాల కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని అన్నారు. పాలమూరు యూనివర్సిటీ ముందు రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని యూనివర్సిటీ ముందు నిత్యం ఏదో రూపకంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గత కొన్ని సంవత్సరాల కాలంలో వర్కర్స్ చనిపోయారని విద్యార్థులకు యాక్సిడెంట్లు అయ్యాయని వీటి నివారణ కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫుట్పాత్ ఏర్పాటు చేసి స్పీడ్ బ్రేకర్స్ సిగ్నల్స్ ను జిబ్రా క్రాసింగ్ ను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షుడు మీసాల గణేష్ మాదిగ, ఎన్ ఎస్ యు ఐ పియు అధ్యక్షుడు పుట్టపాగ వంశీ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్ ,బద్రు, శేఖర్, శివ, శ్రావణి, నందిని, గీత తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డులో(ఇందిరా క్రాంతి పథకం)మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివకుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ రమేష్ కుమార్,మార్కెట్ సూపర్వైజర్ రాజశేఖర్, నవాబుపేట్ క్లస్టర్ కోఆర్డినేటర్ రమాదేవి,మహిళా సంఘం అధ్యక్షులు లక్ష్మమ్మ, కార్యదర్శి హేమలత,మండల కాంగ్రెస్ నాయకులు బంక వెంకటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠం,బంక ఆంజనేయులు, దేవని ఆనంద్, మరికంటి నర్సింలు,చిర్ప సత్యం,కొల్లి నర్సింలు, బంక శ్రీనివాస్, పుట్టి శ్రీనివాస్, బడికల నాగరాజు,సంద పెంటయ్య, దడవాయి సత్యం, నిరంజన్, నర్ల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకి దూరంగా పందులను పెంచుకోవాలి. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ .



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** మున్సిపాలిటీకి దూరంగా పందులను పెంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. శనివారం కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో పందుల యజమానులతో సమావేశం నిర్వహించారు. పందులు పట్టణంలోకి రాకుండా చూసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని పందుల యజమానులకు కమిషనర్ సూచించారు, పందుల నుండి ఎలాంటి ఇబ్బందులు కలిగిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, పందుల యజమానులు తదితరులు ఉన్నారు.

## కులగణన చరిత్రత్మక నిర్ణయం: ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రత్మకమని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ప్రకటనలో తెలిపారు. గతంలో పరిపాలించిన పాలకులు అధికారంలో ఉన్న 60 సంవత్సరాల లో ఒక్కసారి కూడా కులగణన చేపట్టకపోవడంతో బడుగు, బలహీన వర్గాలు,దళితులు అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల తో పాటు కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడంతో సామాజిక న్యాయం,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి దోహదపడుతుంది అని తెలిపారు. అణగారిన వర్గాలకు బిజెపి అండగా ఉంటుంది అని సబ్ కా సాత్, సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ అనే నినాదంతో సాహసోపితమైన నిర్ణయాలు తీసుకుంటూ భారతదేశ అభివృద్ధి కోసం పునాదులు వేస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## ఆటో బోల్తా ప్రయాణాలకు గాయాలు





**ఉప్పుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని లక్ష్మాపూర్ గ్రామం నుండి తెలకపల్లి కి వెళ్తున్న ప్రయాణికులతో వెళుతున్న ఆటో శివగంగ ఫంక్షన్ హాల్ వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది అందులో ప్రయాణిస్తున్న పెద్దాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల నిరంజన్ వయస్సు 56 సంవత్సరాలు తీవ్ర గాయాలు అయినాయి. మిగతా ప్రయాణికులు చిన్న చిన్న గాయాలు తగిలినాయి అక్కడే ఉన్న కొంతమంది యువకులు 108కు సమాచారం ఇవ్వడంతో నాగర్ కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్రావు బాధితుని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించడం జరిగింది.

## అడుగంటుతున్న భూగర్భ జలాలు..



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** భూగర్భ జలాలు రోజు రోజుకు తగ్గుతున్నాయి. 250-500 ఫీట్ల లోతుకు(అండర్ గ్రౌండ్ వాటర్), మల్రిబయితండాలో ఓ రైతు తన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం భూగర్భ జలాలు పెంచడానికి ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేయాలని సూర్య ప్రతినిధితో అన్నారు.

## లింగసానిపల్లిలో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని లింగసానిపల్లి గ్రామంలో ఎంపీడీవో వెంకట్రాములు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, గ్రామంలో పారిశుధ్యం, త్రాగునీరు నిర్వహించే విధానాన్ని పరిశీలించారు, అదేవిధంగా గ్రామపంచాయతీలో ఆశ వర్కర్లు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు ఇస్తున్నటువంటి టీకాలను, ఇమ్యునైజేషన్ విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు దేవరకద్రలో ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్ ని విజయవంతం చేయండి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలో ఆదివారం నాడు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మేఘ మెడికల్ హెల్త్ క్యాంపు అలాగే రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు జికేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోన రాజశేఖర్ మండల పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి .కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారంనాడు ఉదయం తొమ్మిది గంటలకు అపోలో యశోద మహబూబ్నగర్ ఎస్ వి ఎస్ హాస్పిటల్ సౌజన్యంతో హెల్త్ క్యాంపు నిర్వహించబడును కాబట్టి ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని ఈ మెడికల్ క్యాంపులో ప్రత్యేక వసాతులతోపాటుగా చెవి ముక్కు గొంతు సమస్యలతో మోకాళ్ళ కీళ్ల నొప్పుల గురించి అంత సమస్యలను కూడా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ క్యాంపు ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఎస్ బాలు నాయక్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు, అయన మాట్లాడుతూ ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం భారతీయ జనతా పార్టీ నూతన మండల కమిటీ కొరకై ప్రతి గ్రామంలోని కార్యకర్తలను వారి యొక్క బూత్ అధ్యక్షుల చేత కార్యకర్తల జాబితా ఏర్పాటు చేసి జిల్లా శాఖకు పంపడం జరిగిందన్నారు. బీజేపీ జిల్లా కార్యవర్గం చే మండల నూతన కమిటీని ప్రకటిస్తామన్నారు. రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా మండలంలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం అందరూ దృఢ శంకల్పంతో పనిచేయాలన్నారు. మెరుగైన స్థానాలు గెలిచే విధంగా ప్రణాళిక అమలు పరచలన్నారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల ఇంచార్జ్ ప్రవీణ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్, రేవల్లి సీనియర్ నాయకులు మేకల కృష్ణయ్య, జిల్లా అధికార ప్రతినిధి మనివర్ధన్ సాగర్, సీనియర్ నాయకులు జమ్ములు, మండల ఉపాధ్యక్షుడు రాము, కొంకలపల్లి తిరుపతి, స్థానిక బూత్ అధ్యక్షుడు, రేవల్లి భూత్ అధ్యక్షులు లింగస్వామి ,భ్రహ్మ చారి, శంకర్ నాయక్, పవన్, మల్లికార్జున్, ఆంజనేయులు, శ్రీశైలం, ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సివిఆర్ న్యూస్ జర్నలిస్ట్ నరేష్ పెళ్లిరోజు వేడుకల్లో పాల్గొన్న కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మున్సిపాలిటీ సివిఆర్ న్యూస్ ఛానల్ నరేష్ కుమార్ లావణ్య పెళ్లిరోజు వేడుకల్లో భాగంగా. మేదర సంఘం రాష్ట్ర నాయకులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్. జర్నలిస్టు మిత్రులతో కలిసి వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి సలవుతో సత్కరించి ఘనంగా పెళ్లి రోజు వేడుకలు జరిపారు.

## దశాబ్దాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే జిఎంఆర్



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం నెల్విడి గ్రామం నుండి నెల్విడి తండా వరకు అంచనా విలువ ఒక కోటి 10 లక్షలు రూపాయలు తో 1.1 కిలోమీటర్ వేసిన నూతన బీటీ రోడ్డును ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా నెల్విడి మాజీ ఎంపీటీసీ కురుమన్న మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన నెల్విడి తండా రోడ్డు మారలేదు మా గ్రామ ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు ధన్యవాదాలు తెలియజేసిన తండావాసులు ఈ కార్యక్రమం లో మదనపురం మండల కాంగ్రెస్ నాయకులు, నెల్విడి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి



**మల్దకల్ మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో శుక్రవారం యువ నాయకులు ప్రేమ్ కుమార్ వివాహం వేడుకల లో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వీరి వెంట, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ రామేశ్వరమ్మ, మాజీ ఎంపీపీ రాజారెడ్డి,మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు కురుమన్న, నవీన్ రెడ్డి, ప్రవీణ్ , కిరణ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఫోన్ అప్పగింత

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన మనోహర్ పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి ఫోన్ అప్పగించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు ఫిబ్రవరి 14న గ్రామంలో సెల్ఫోన్ పోగొట్టుకోగా వెంటనే గోపాల్పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితులకి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : తెలంగాణ రైతు సంఘండిమాండ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని పిడేంపల్లి, నర్సాపూర్, అన్నసాగర్ గ్రామాల్లో రైతు సంఘం జిల్లా బృందం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి అక్కడ రైతులతో కలిసి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు సరిపడా గోనెసంచులు, కాటలు వేసిన ధాన్యాన్ని తరిలించేందుకు లారీలు రాక వారం రోజులు గా తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్,స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి స్పందించి అవసరం ఉన్న కేంద్రాలకు సరిపడా గోనెసంచులు రైతులకు ఇవ్వాలని ,కాట అయిన ధాన్యానికి సరిపడా లారీలు ఏర్పాటు చేసి మిల్లులకు తరలించాలని కోరారు.సరిపడా లారీలు పెట్టి సకాలంలో మిల్లులకు ధాన్యాన్ని తరలించకుంటే రైతులతో కలిసి ఆందోళన చేపడతామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు నర్సింహా,బాల్ రాజ్,శ్రీనివాస్ వెంకట్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శం భూ భారతి చట్టం

- ప్రభుత్వ భూములును కాపాడే బాధ్యత మన పై ఉంది
- వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతుకు రసీదు ఇవ్వాలి
- అత్యంత పేదవారినే గుర్తించి అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు
- భూ భారతి అవగాహన సదస్సుకు హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు









**చిన్నంబావి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అమలు చేస్తున్న భూ భారతి చట్టం దేశంలోనే ఆదర్శంగా నిలువనుందని ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం చిన్నంబావి మండల కేంద్రంలో ఏర్పా టు చేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఉన్న భూ చట్టాలను మార్చేసి కొంత మంది స్వార్థం కోసం గత పాలకులు ధరణి అనే మాయదారి చట్టాన్ని తీసుకొచ్చింది ధరణి లో ఉన్న లోపాలను సరిదిద్ది ఇబ్బంది పడుతున్న ప్రజలకు న్యాయం చేయడానికి ఈ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందనీ రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గతంలో తాత ముత్తాతల నుంచి వచ్చిన భూములు, కష్టపడి కొనుకున్న భూములు, ప్రభుత్వం ద్వారా పేదలకు ఉచితంగా ఇచ్చిన పోరంబోకు భూములు, విలువైన ప్రభుత్వ భూములు మాయదారి ధరణి చట్టం వల్ల అన్యాక్రాంతం అయ్యాయని మంత్రి అన్నారు. ఒకప్పుడు ఉన్న భూ చట్టంలో పహాని ఉండేదని అందులో భూమికి సంబంధించిన సమగ్ర సమాచారం ఉండేదని, కానీ ధరణి వచ్చాక పాస్ పుస్తకంలో కేవలం భూ యజమాని పేరు, సర్వే నెంబర్, విస్తీర్ణం తప్ప ఖాస్తు కు సంబంధించిన సమాచారం లేదని అందువల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. చివరకు అన్నదమ్ముల మధ్య భూ వివాదాలు ఏర్పడి హత్యలు చేసేదాక వెళ్లిందన్నారు. కొందరు రైతులు వారికి తెలియక క్రయ విక్రయాలు సాదా బైనామా లో రాసుకున్నారు తప్ప రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయించుకోలేదన్నారు. అది ఆసరా చేసుకొని సాదా బైనామా భూములను లాక్కోవడం, ఇతరులపై మార్పిడి చేయడం వంటి అరాచకాలు జరిగాయన్నారు. ఫిర్యాదులు చేద్దామంటే ధోరణిలో అవకాశాలు లేవన్నారు. అందువల్ల ధరణిలో వచ్చిన ఇబ్బందులు, ప్రజలకు అండగా ఉండాలని భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. విరాసత్ లో జరిగిన తప్పులను సరి చేసుకోవడం, జరిగిన తప్పులకు అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతిలో కల్పించడం జరిగిందన్నారు. రైతు తహసీల్దారుకు దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ 30 రోజుల్లో పరిష్కారం చేయకుంటే ఆటోమేటిక్ గా దరఖాస్తు ఆమోదం పొందుతుందని వివరించారు. ఒకవేళ తహసిల్దార్ తప్పు చేస్తే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చని వారు 60 రోజుల్లో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఆర్డీఓ తప్పు చేస్తే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని 60 రోజుల గడువు కలెక్టర్ కు ఉంటుందన్నారు. రైతులు తహశీల్దారు, ఆర్డీఓ కు దరఖాస్తు పెట్టుకుంటే అందుకు రసీదు తప్పకుండా ఇవ్వాలని ఆదేశించారు. అనవసరంగా దరఖాస్తు తిరస్కరిస్తే సంబంధిత అధికారి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను సూచించారు. అదేవిధంగా తప్పు చేసిన అధికారి పై చర్యలు తీసుకునే అవకాశం భూ భారతి చట్టంలో కల్పించడం జరిగిందన్నారు. త్వరలోనే గ్రామ రెవెన్యూ వ్యవస్థను తీసుకురావడం జరుగుతుందని, భూ రికార్డులు పక్కగా భద్రపరచడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. ఇంతకు ముందు ధరణి చట్టాని అడ్డం పెట్టుకొని భూ ఆక్రమణలు జరిగాయని, వాటన్నింటిని భూ భారతి చట్టం ద్వారా సరిచేసి ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నంబావి మండలంలో కోట్లలో విలువ చేసే భూమిని గతంలో మత్స్యకారులకు ఇవ్వడం జరిగిందన్నారు. మత్స్య కారుల భవనం నిర్మాణానికి రూ . 20 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం కబ్జా చేసి భవనం నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఇటీవల నిబంధనల ప్రకారం దానిని కులదోయడం జరిగిందన్నారు. అదేవిధంగా కొల్లాపూర్ లో జరిగిన రాజాగారి 1600 ఎకరాల ఆక్రమణలను సైతం వివరించారు. ఇప్పటి వరకు జరిగిన భూ కబ్జాలను తిరిగి ప్రభుత్వ భూమిగా గుర్తించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల పై ఉందన్నారు. వరి కొనుగోలు పై మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వడ్లను తేమ శాతం చూసి సరిగ్గా ఉంటే వెంటనే తూకం చేసుకొని అక్కడే రసీదు ఇచ్చేయాలని రైతుకు రశీదు ఇవ్వకుండా లారీ లోడ్ చేయడాని వీలు లేదన్నారు. రైతులు మిల్లుకు పోవాల్సిన అవసరం లేదన్నారు. తూకం చేసి రసీదు ఇచ్చాక ఒక్క గ్రాము తక్కువ అని చెప్పడానికి వీలు లేదని తెలిపారు. ఒకవేళ అలా జరగకుండా రైతు మిల్లుకు వెళ్లాలి, తరుగు తీయడం వంటివి చేస్తే కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు నిజాయితీగా అత్యంత పేదవారినే గుర్తించి అర్హులైన వారి పేర్లు సిఫారసు చేయాలని సూచించారు. ప్రజలు ఎవ్వరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. చిన్నంబావికి సాగు నీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ఏ చట్టం తీసుకువచ్చిన చట్టం పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంటుందని అందుకే కొత్తగా వచ్చిన భూ భారతి ఆర్. ఒ.ఆర్. చట్టం పై మండల స్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చి రిజిస్ట్రేషన్ లేదా మ్యుటేషన్ చేయించుకున్న లేదా అధికారులు తప్పు చేసిన అప్పీల్ చేసుకుంటే తప్పు చేసిన వారికి నోటీస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు తప్పు చేస్తే చర్యలు తీసుకొని తప్పును సరి చేసే అవకాశం భూ భారతి చట్టంలో అవకాశం ఉందన్నారు. ఇతరుల భూ రికార్డులు కావాలి అనుకుంటే తహసిల్దార్ సర్టిపై తో వివరాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి తండ్రి చనిపోతే ఇద్దరు స్లాట్ బుక్ చేసుకొని ఇద్దరమే హక్కుదారులమని అన్యాయంగా మ్యుటేషన్ చేయించుకుంటే ఇంతకు ముందు చట్టంలో తప్పు సరిదిద్దుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. భూ భారతి చట్టంలో నోటీస్ ఇచ్చి సరిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా కేసులను సైతం ఆర్డీఓ క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించుకునే అవకాశం భూ భారతి చట్టంలో కల్పించిందన్నారు. అందుకే భూ భారతి చట్టం పై ప్రజలు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అందుకే చట్టం గురించి కరపత్రాలు పంచడం జరుగుతుందన్నారు. డి.సి.సి.సి.బి జిల్లా అధ్యక్షులు మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, సైతం చట్టం గురించి ప్రజలకు వివరించారు. అనంతరం చిన్నం బావి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, పి. ఏ.సి.ఎస్ చైర్మన్ బి. నరసింహ రెడ్డి, తహసిల్దార్ ఎం డి ఇక్బాల్, ఎంపీడీఓ రమణ రావు , ఎంపిఓ రామస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మండల నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మెన్ రాంచంద్రారెడ్డి, కృష్ణ ప్రసాద్ యాదవ్, చిదంబరం రెడ్డి, బీచిపల్లి యాదవ్, మాజీ మండల ప్రజా ప్రతినిధులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# సంస్థాగతంగా బిజెపి బలోపేతానికి కృషి చేస్తా

- బిజెపి మండల పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైన గువ్వని నవీన్



**లింగాల మేజర్ న్యూస్:** దేశంలో అతి పెద్ద జాతీయ పార్టీ అయినా బిజెపి నీ సంస్థాగతంగా బలోపేతానికి కృషి చేస్తానని బిజెపి మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన గువ్వని నవీన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ బిజెపితోనే దేశంలో సుపరిపాలన సాధ్యమని అన్నారు. భారతదేశ అభివృద్ధే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోధి దేశ సమగ్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జన కుల గణన చేపట్టాలనే నిర్ణయం చారిత్రాత్మకమని ఇది బిజెపి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ఫలాలు అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాల చెంతకు చేర్చే విధంగా కృషి చేస్తామన్నారు. బిజెపి శ్రేణులను సమాయత్త పరిచి అందరి భాగస్వామ్యంతో బిజెపి పార్టీ పటిష్ట పరచడానికి బూత్ స్థాయి నుంచి బలోపేతం చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యలపై బిజెపి పార్టీ ఉద్యమిస్తుందని అన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బిజెపి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తానని తనకు అధ్యక్ష పదవి ఎంపిక చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు ఇతర బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుంది రైతులు ఆందోళన పడవద్దు: మదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం రాత్రి ఆకస్మికంగా కురిసిన వర్షానికి చిట్యాల మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తడిచిపోయింది. శనివారం ఉదయం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి తడిసిన వరి ధాన్యమును పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్, పౌరసరఫరాల శాఖ అధికారులకు తడిసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రంలో గడిచిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు అవసరమైన టార్ఫాలిన్ లు అందజేయాలని మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.



**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోమినాపూర్ గ్రామానికి చెందిన గాడి రవికి రూ,,48000/- ,అలాగే నాగప్ప రూ,,28000/- సిఎంఆర్ చెక్కుల పంపిణీ రవి ఆధ్వర్యంలో లబ్ధిదారునికి అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపాల్పేట తాసిల్దార్‌గా పాండు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట తాసిల్దారుగా ఆర్ పాండు శనివారం నాడు బాధ్యతలు చేపట్టారు గతంలో కలెక్టర్ పేషీలో సెక్షన్ సూపర్ డెంట్ గా పనిచేస్తూ బదిలీపై గోపాల్పేటకు వచ్చినట్లు తెలిపారు అంతకు ముందుకు ఖిల్లా ఘణపురం మండలం తాసిల్దారుగా పనిచేసినట్లు ఆయన తెలిపారు.

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వేసవి తీవ్రత నేపథ్యంలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మంచినీటి సరఫరా సిబ్బంది తో ఆయన మాట్లాడారు, తాగునీటి సమస్య, మంచినీటి ని వృధా కాకుండా చూడాలని నీటి సరఫరా సిబ్బందికి కమిషనర్ మహమ్మద్ షేక్ పలు సూచనలు చేశారు, ఎక్కడైనా పైపులైన్లు మరమ్మతులకు గురైతే వెంటనే మరమ్మతులు చేయాలని ఆయన సూచించారు, ఈ సమావేశంలో ఏఈ షబ్బీర్ అహ్మద్, నీటి సరఫరా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఈ నెల 5 నుంచి 13 వరకు మూసా పేట పైలెట్ మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**- రెవెన్యూ సదస్సులు షెడ్యూల్ ఖరారు**

**- రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్ లో సమావేశంలో**

**- కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఒక పైలట్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 5 నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించిన విధంగా జిల్లాలో మూసా పేట మండలాన్ని పైలెట్ మండలం గా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మూసాపేట పైలెట్ మండలంలో ఈనెల 5 నుంచి 13 వరకు అన్ని గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు . శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. మూసాపేట పైలెట్ మండలంలో అన్ని గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు తహ సిల్దారుల ఆధ్వర్యంలో రెండు రెవెన్యూ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కొక్క టీం లో ఏడుగురు రెవెన్యూ సిబ్బంది ఉంటారని తెలిపారు. ప్రతిరోజు రెండు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ఈ రెవెన్యూ సదస్సుల్లో రైతులు ఎదుర్కొనే భూ సమస్యలు ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం పరిష్కారం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూసాపేట మండలం పైలెట్ మండలంలో ఈనెల 5వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శక్రా పూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో , తునికిని పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఈనెల 6 తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జానంపేట గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, వేముల గ్రామంలో రైతు వేదిక వద్ద, ఈనెల 7 వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోల్కంపల్లి గ్రామంలో రైతు వేదికలో, సంకల్మద్ది గ్రామంలో రైతు వేదికలో ఈ నెల 8వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొమిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లో, నందిపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఈనెల 9వ తేదీన ఉదయం 10%ఎ% గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, నిజాలాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఈ నెల 12 వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తిమ్మాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో, దాసరపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో, ఈనెల 13వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కనకా పూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ భూ సంబంధిత పేరు తప్పులు విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూస్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వేనెంబర్ మిస్సింగ్,, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదా బైనామా కేసులు, సరిహద్దు సమస్యలు, పార్ట్ -బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు, పట్టా లేకుండా ప్రభుత్వ భూములు కబ్జా కలిగిన వివరాలు సేకరణ తదితర భూ సమస్యలను సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో ప్రభుత్వమే నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని, రైతులు దరఖాస్తులను నింపి సంబంధిత ధ్రువపత్రాలను జతపరిచి రెవెన్యూ సదస్సులలో అధికారులకు అందజేయాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్లో నిక్షిప్తం చేయడం జరుగుతుందని తెలిపారు కొత్త భూభారటి చట్టం లో పొందుపరిచిన నియమాల ప్రకారం దరఖాస్తులు అన్ని పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు సమావేశంలో రెవెన్యూ అధికారులకు రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఎలా పరిష్కారం చేయాలో జిల్లా కలెక్టర్ తెలియజేశారు రైతులు మూసాపేట పైలెట్ మండలంలో అన్ని గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం ఈనెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న భూభారతి రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అందజేసి ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు . ఈ సమావేశంలో రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం

**- కుల సంఘాల పెద్దలకు సన్మానం**

**- పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం చేసిన జిల్లా అధ్యక్షులు టి రామాంజనేయులు**



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి బిజెపి మండల అధ్యక్షులు శశి కుమార్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం. కుల సంఘాల పెద్దలకు సన్మానంచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షులు టి రామాంజనేయులు మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఏ ప్రభుత్వం ఏ ప్రధాని ఏ నాయకుడు తీసుకొని సంచలన నిర్ణయం చరిత్రలో నిలిచిపోయే చారిత్రాత్మకమైన నిర్ణయం కుల గణన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకోవడం భారతదేశం సంతోషించదగ్గ విషయం ఎందుకంటే అన్ని రంగాలలో వెనుకబడినటువంటి బీసీ కుల సంఘాలు ఈరోజు ఈ కుల గణన వలన భవిష్యత్తులో చట్టసభలలో కానీ ఆర్థికంగా గాని స్థానిక ఎన్నికల్లో గాని రాజకీయంగా గాని బీసీ కులగనన వలన మంచి భవిష్యత్తు ఉంటుంది 85 కోట్ల బీసీ జనాభా కు వెనుకబడిన వర్గానికి విద్య వైద్య అనేక రంగాలలో ఉపయోగపడుతుంది ఈ కుల గణన గతంలో 50ఏళ్లు దేశం లో పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కులగనన చేయలేదు. బీసీలు కేవలం ఓట్లకు మాత్రమే పనికి వస్తారా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేసిన దానివల్ల ఒరిగింది ఏమీ లేదు ఎందుకంటే నేరుగా వెళ్లి ప్రజల ఇంటి దగ్గరకు వెళ్లి కుల గణన చేయలేదు వారు పట్టణాలలో మాత్రమే ఉండి తప్పుడు లెక్కలు చూపించి ఆ గణన తప్పులతడకగా మారిందే తప్ప సర్వే వల్ల ఎలాంటి ఉపయోగం లేదు ఈరోజు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గతంలో చెప్పిన విధంగా కచ్చితంగా బీసీ కులగనన చేస్తా మనందం చారిత్రాత్మక నిర్ణయమని చెప్పాలి అందుకే ఈరోజు బిజెపి పార్టీ ఆఫీసు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఆదేశాలు, మరియు పాలమూరుఎంపీ బీజేపీ జాతీయ ఉప అధ్యక్షురాలు డీకే అరుణ సూచన మేరకు రాజోలి మండలంలో ఉన్న అన్ని కుల సంఘాల పెద్దలకు స్వీట్లు పంచి సన్మానించడం జరిగింది. మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పా లాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవరెడ్డి స్వప్న తిరుమలేష్ గోవిందరాజులు గట్టు రామ్ చిన్నప్ప రాజేష్ భీమన్న తిరుపతి రమేష్ బాబు మద్దిలేటి జమ్మన్న కళ్యాణ్ కేదర్ వీరేష్ రవి మండల అధ్యక్షులు శ్రీనివాసులు వడ్డేపల్లి నాగరాజ్ నరసింహులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె




**అమరచింత, మేజర్ న్యూస్:** కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ ను రద్దుకై ఈనెల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కొనసాగిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.ఎన్. రమేష్ పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మునిసిపాలిటీలోని సిఐటియు జెండా కట్ట దగ్గర దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె యొక్క గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ అనుకూల కార్మిక చట్టాలను తెచ్చిపెట్టిందని విమర్శించారు. దేశంలో మతోన్మాదశ చర్యలను కొనసాగిస్తూ దేశవ్యాప్తంగా మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను ముందుకు తెచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేశారని ఆయన ఆందోళన చెందారు. సామాన్యులపై భారమోపి కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు వేలకోట్లు రాయితీలు ప్రకటించి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తున్నదని ఆయన ఎన్డీఏ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. అసమానతలు, ఆరోగ్య రక్షణ, ప్రాథమిక సమస్యలను పట్టించుకోక పోగా దేశంలో తీవ్ర రూపం దాల్సే ఆర్థిక విధానాలను విచక్షణారహితంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకునేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర రెడ్డేసియన్లు, అసోసియేన్లు కలిసి సంయుక్తంగా ఈనెల 20 న జరుపుతున్న దేశభక్తి సార్వత్రిక సమ్మెను కార్మికులందరూ విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు ఎం. ప్రభాకర్, బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న, కార్మిక సంఘ నాయకులు ప్రేమ్ కుమార్, సుజ్ఞానం, రవి ప్రకాష్, తిరుపతి, రాఘవ, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

